జీరో బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గ్యారెంటీలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగు
- ఎమ్మెల్యే కనకయ్య
- మొట్లతిమ్మాపురంలో గృహజ్యోతి ప్రారంభం

బయ్యారం, మార్చి7 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత కొత్తపేటలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, బయ్యారం సొసైటీలో రూ.10లక్షలతో విశ్రాంతి భవనానికి స్థాపన, 10 రకాల సేవలందించే కామన్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. మొట్లతిమ్మాపురం గ్రామంలో రూ.2కోట్లతో ఉడుముల వాగు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, గృహజ్యోతిని ప్రారంభించారు. లబ్ధిదారులకు జీరో బిల్లులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. అనంతరం సింగారం గ్రామానికి చెందిన చెరుకుపల్లి శ్రీనుకు రూ. లక్ష ఎల్‌వోసీ చెక్కును అందజేవారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సదియా సుల్తానా, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ శైలజారెడ్డి, లక్ష్మీ, మెహన్, మాజీ సర్పంచ్ స్వరూప, ట్రాన్స్‌కో ఎస్‌ఈ నరేశ్, డీఈ విజయ్, ఏఈ సుమన్ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

డోర్నకల్, మార్చి 7: డోర్నకల్, చిల్కోడు, పెరుమాండ్ల సంకీస జడ్పీహెచ్‌ఎస్‌లలో గురువారం డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ సహకారంతో పదో తరగతి విద్యార్థులు సుమారు 150 మందికి పరీక్ష సామగ్రిని అందజేశారు. ఎల్‌హెచ్‌పీఎస్ ఎక్ మత్రో, మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు రవీందర్‌నాయక్, హెచ్‌ఎంలు బీ నర్సింహా రావు, వీరబద్రం, బీ రామ్మూర్తి, ఎల్‌హెచ్‌పీఎస్ ఎక్ మత్రో మండల నాయకులు భాస్కర్, భరత్, అంగోత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫారం నం. URC-2

చట్టంలోని చాప్టర్ XXI లో పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన [కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1) కు అనుగుణంగా]

1. కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2) ననుసరించి CRC వద్ద రిజిస్ట్రేర్‌కి, **మాంగళ్య షాపింగ్ మాల్ అనే భాగస్వామ్య సంస్థ**, కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్టర్ కావచ్చునని, దరఖాస్తు చేసేందుకు ప్రతిపాదించబడినదని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
2. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి :

a. అన్ని రకాల అప్పరెల్స్, డ్రెస్‌లు, క్లాత్స్, ఔట్‌ఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసరీ & సిల్క్ వంటి వాటిలో క్రయ, విక్రయం, దిగుమతి, మర్చండైజర్స్, ట్రేడర్స్, కోఆర్డినేటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు/లేదా ఇతరత్రా వ్యాపారం లేదా అన్ని రకాల మరియు విధముల మరియు అన్ని ఫైబర్స్, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, నైలాన్, రేయన్, జూట్ మరియు ఏదైన ఇతర ఫైబర్స్ లేదా ఫైబర్ రకపు మెటీరియల్స్ టెక్స్‌టైల్స్ సబ్‌స్టెన్స్ సంబంధ ఉత్పత్తులు, ఉప- ఉత్పత్తులు మరియు సబ్‌స్టిట్యూట్స్ పైవన్నీ లేదా వాటిలో ఏదైనా దానికోసం మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్సరీస్ యొక్క వర్తకవ్యాపారం నిర్వహించుట.

3. ప్రతిపాదించబడిన కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఇం. నం. 1-8-609/1,2,3, కెబిఆర్ శాంతా ప్లాజా, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ - 506001 వద్దగల కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా **రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్‌కోడ్ -122050** వారికి, దాని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా తెలుపవచ్చును.

మాంగళ్య షాపింగ్ మాల్ (భాగస్వామ్య సంస్థ) తరపున

సం/-	సం/-	సం/-	సం/-	సం/-	సం/-
నమశివాయ కాసం	శివ ప్రసాద్ కాసం	పుల్లూరు స్రవంతి	కాసం వాసంతి	కాసం కేదరినాథ్	కాసం కల్పన
భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి
సం/-	సం/-	సం/-	సం/-	సం/-	సం/-
కాసం ధనలక్ష్మీ	కాసం మల్లిభార్జున్	పుల్లూరు అరుణ్	కాసం చిత్ర	పుల్లూరు విజయలక్ష్మి	కాసం సాయికృష్ణ
భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి	భాగస్వామి

తేది: 08-03-2024
ప్రదేశం: వరంగల్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323021

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802

CHANGE OF NAME

★I, KANDULA NIRMALA, R/o. 1-107/1, Shivanagar, Narsampet Mandal, Warangal-506 132, T.S. Changed My Name as EDUNURI NIRMALA, W/o. Edunuri Sravan Kumar.
NT-319477

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

అందరినీ కాపాడుకుంటా..

- సంస్కారం లేనోళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారు
- ఎంపీగా మరోసారి ఆశీర్వదించాలి
- ఎంపీ మాలోత్ కవిత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

నర్సింహులపేట, మార్చి 7: అందరినీ కాపాడుకునే బాధ్యత వందశాతం తానే తీసుకుంటానని, తనను మరోసారి ఎంపీగా ఆశీర్వదించాలని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత కోరారు. గురువారం మరిపెడ పట్టణంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తన బలం.., బలగమైన డోర్నకల్ నియోజకవర్గంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లకు మరోసారి చోటుఇవ్వకుండా జాగ్రతగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్దాన్నారు. మహబూబాబాద్ ఎంపీగా మరోసారి కేసీఆర్ తనకు అవకాశం ఇచ్చారని, ఆడబిడ్డగా అదరించాలని కోరారు. మహిళలంటే ఎమ్మెల్యే రామచంద్రూనాయక్‌కు గౌరవం లేదని, తనను సూర్పణకగా పోల్చిన ఆయన సంస్కారం ఎలాంటిదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తాను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగానని, సంస్కారం లేకుండా మాట్లాడుతున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కష్టపడే కార్యకర్తలు బీఆర్ఎస్‌లో ఉన్నారని, కొంతమంది అవకాశవాదులు మాత్రమే వేరే పార్టీలో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను గెలిపించి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారని, వారి పక్షాన పోరాటం చేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. డిసెంబర్ 9న రూ. 2లక్షల రుణమాఫీ, రూ.15వేల రైతుబంధు, 18 ఏళ్ల నిండిన మహిళలకు రూ.2500, పింఛన్ రూ.4వేలు ఇస్తామని అసత్య ప్రచారంతో గద్దెనెక్కిన కాంగ్రెస్, ఇప్పుడు వాటిని మరిచిపోయిందన్నారు. వంద రోజుల తర్వాత ప్రజల కోసం రోడ్డెక్కుతామని, కార్యకర్తలు భయం లేకుండా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఆరు గ్యారెంటీల్లో 13 పథకాలు ఉన్నాయని, వాటిని అమలు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. గుండె ధైర్యం లేని వారు, మోసం చేసిన వారు మాత్రమే పార్టీ మారుతున్నారని, వారి మోసాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, నాయకులు నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, రవిచంద్ర, మండలాధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు అరుణారాంబాబు, శారధారవీందర్, బాలూనాయక్, కమల, పద్మ రవి, దేవేందర్, రవి పాల్గొన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఈ నెల 11 నుంచి 15 వరకు ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 11న కురవి, సీరోలు, 12 డోర్నకల్, 13న మరిపెడ, చిన్నగూడూరు, 14న నర్సింహులపేట, 15న దంతాలపల్లి మండలకేంద్రాల్లో సమావేశాల్లో నిర్వహించనున్నారు.

కల్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కురవి ఆలయంలో శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

కురవి, మార్చి 7 : కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం ఆలయ పూజారి పెనుగొండ అనిల్, రజిత దంపతులు పసుపు, కుంకుమ తీసుకురావడంతో ప్రారంభమయ్యాయి. ఆనవాయితీ ప్రకారం పూజారి కుటుంబానికి ఆలయ ఈవో సత్యనారాయణ స్వాగతం పలికారు. రాత్రి 7గంటలకు అంకురార్పణ పూజలతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. స్వామి వారి కల్యాణబ్రహ్మోత్సవాలకు గుర్తుగా ధ్వజారోహణం గావించారు. అశేషంగా భక్తులు కదిలి రాగా రాత్రి 10గంటలకు బసవముద్దను (ధ్వజారోహణ పటానికి ఎదురుగా స్వామివారి ప్రసాదాన్ని విసిరివేయడం) వేశారు. కల్యాణ బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయ పరిసరాలతోపాటు గ్రామ పురవీధులు సుందరంగా తీర్చిదిద్దారు. అన్నిశాఖల అధికారుల సమన్వయంతో ఆలయ పాలకమండలి, ఈవో సత్యనారాయణ పనులను చకచకా పూర్తి చేశారు. రంగురంగుదీపాలతో ఆలయం జిగేల్ మంటున్నది. భక్తులకు ఎండ తగలకుండా రోడ్లపై కలకత్తా డెకరేషన్ వేయించారు. ఆలయంలో గ్యాలీవాన్ షెడ్ నిర్మాణం పూర్తికావడం తో భక్తులకు శాశ్వతంగా ఇబ్బందులు తొలగాయి.

కురవి: పూజలు చేస్తున్న ఆలయ పూజారి కుటుంబ సభ్యులు

చిన్నగూడూరు శివాలయం..

చిన్నగూడూరు: శివ పార్వతుల కల్యాణానికి మండలంలోని ఆయా గ్రామాల్లోని శివాలయాలను ఆలయ కమిటీలు సర్వం సిద్ధం చేశారు. చిన్నగూడూరు, ఉగ్గంపల్లి, విస్సంపల్లి, గుండంరాజుపల్లి, జయ్యారం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో నేడు నిర్వహించనున్న శివరాత్రి వేడుక కోసం ఆలయాలను నిర్వాహకులు విద్యుద్దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 7 : పట్టణ శివారు కాలనీల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సూర్ణపు సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ.. పట్టణంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఫిబ్రవరి నెలలోనే నీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. పాలేరు రిజర్వాయర్‌లో సరిపడా నీళ్లు లేవనే సాకుతో మిషన్ భగీరథ నీటి నిలిపివేయడం సరికాదన్నారు. మున్నేరు వాగు నీటిని సరఫరా చేయాలని, ముందస్తుగా బోర్లకు మరమ్మతు చేయించాలని కోరారు. అవసరమైన కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజమౌళి, సీతారాంనాయక్, రావుల రాజు, హేమానాయక్, తోట శ్రీను, గౌని వెంకన్న పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కోళ్ల వ్యాన్ బోల్తా..

డోర్నకల్, మార్చి 7 : కోళ్ల వ్యాన్ బోల్తా పడిన ఘటన బంజరా పంచాయతీ శివారు సీతారాంపురం గ్రామ సమీపంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ స్నేహ చికెన్ కు చెందిన కోళ్ల వ్యాన్ బుధవారం రాత్రి బంజారా పంచాయతీ శివారులో సీతారాంపురం గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనం తప్పించే క్రమంలో బోల్తా పడింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, 150 కోళ్లు మృతి చెందాయి.

బోల్తా పడిన కోళ్ల వ్యాన్

ఉపాధి చట్టరక్షణ కోసం ఉద్యమించాలి

కురవి, మార్చి 7 : ఉపాధి హామీ చట్టరక్షణ కోసం వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండలంలోని రాజోలు గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ తీసివేయడానికి కుట్రలు చేస్తున్నదని, బడ్జెట్‌లో నిధుల కోత విధించి పనులు తగ్గించిందన్నారు. కొత్త నిబంధన పేరుతో పని దినాలు, కూలీల సంఖ్య, వేతనాలను తగ్గించాలని చూస్తుందన్నారు. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కూలీలు చేసిన పనులకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మల్సూరు, నాయకులు మనోహర్, వెంకన్న, కూలీలు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న వీరయ్య

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నెల్లికుదురు, మార్చి 7 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో బాలరాజు, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులను శాలువాతో ఘరంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర గొప్పదన్నారు. ప్రభుత్వ కళాశాలలో మహిళా ఉద్యోగులైన కే స్పందన, కే మంగమ్మను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం అనిల్ కుమార్, సీనియర్ అధ్యాపకుడు ఎం ప్రకాశ్ బాబు, సీఎస్ రామ్మూర్తి, డీవో నాగిరెడ్డి, అధ్యాపకులు ప్రకాశ్ బాబు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, బాబు, వెంకటేశ్వర్లు, సతీశ్, మహేందర్, సుధాకర్, గౌరీ, ప్రదీప్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : ఎంపీపీ, ఎంపీటీసీ, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీడీవో బాలరాజు , డోర్నకల్‌లో..

సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం..

మహబూబాబాద్ రూరల్: సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, వారు అన్ని రంగాల్లో రాణించాలని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సంకా భద్రీనారాయణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి మన దేశంలో ఉందన్నారు. స్నేహలత, సౌభాగ్య, నాగరాణి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళాదినోత్సవం

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండా సెయింట్ పాల్ హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కరస్పాండెంట్ భూక్యా సాల్మన్‌సింగ్‌నాయక్, భూక్యా పూలబాయి, లాల్‌సింగ్ లజారస్, ప్రిన్సిపాల్ సరిత, హలీమా, వసంతా, మౌనిక, భారతి, అజ్జియా పాల్గొన్నారు..

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహిళా ఎంపీటీసీలు, వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బందిని సన్మానించారు. అనంతరం ఎంపీపీ ఉమామల్లారెడ్డి కేక్ కట్ చేశారు. ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో అప్సార్‌పాషా పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా రాణించాలి..

తొర్రూరు : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత అన్నారు. డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు వంటింటి కుందేళ్లలా కాకుండా ఇంటికి, సమాజానికి వెలుగునిచ్చేలా తయారవ్వాలని పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా కోర్టులో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలైన మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లాలు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ప్రవీణ్‌రాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేశానంద్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తొర్రూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్ సూచించారు. గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చేయూత స్వచ్ఛంద సంస్థ మహిళలను ఘనంగా సన్మానించినారు. నాబార్డ్ ఉమ్మడి జిల్లా మేనేజర్ చంద్రశేఖర్, రాము. మేనేజర్ చారి, శ్రీదేవి పాలొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మహిళలు కృషితో అన్ని రంగాల్లో రాణించాలని వైద్యాధికారి నిరంజని సూచించారు. వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో పోటీపడి ఉజ్వల భవిష్యత్‌ను పొందాలన్నారు. మహిళా వైద్యాధికారులు జ్వలిత, ప్రియాంక, సునీత, రమేశ్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ రోహిణి, అధ్యాపకుడు సునీల్, కృష్ణవేణి, రాధిక, రజిత, శారద, వెంకన్న, విజయ్, స్వర్ణ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళా ఎంపీటీసీలు, వివిధ శాఖల మహిళా అధికారులను, సిబ్బందిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీపీ ఉమా మల్లారెడ్డి కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. దంతాలపల్లి పంచాయతీల్లో మహిళా సిబ్బందిని తహసీల్దార్ శ్రీనివాస్, పాఠశాలల్లో ఉపాధ్యాయురాలను, మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయంలో మహిళలను సన్మానించారు. ఎంపీడీవో వివేక్‌రాం తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర: మహిళలు సమాజ నిర్మాణానికి ఆదర్శ మూర్తులని నోడల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీ

మాట్లాడుతున్న ఎంపీ కవిత

మహబూబాబాద్ రూరల్, మార్చి 7 : ప్రతి అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీ కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఉండడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ.. మహిళలు పని చేసే ప్రతిచోట స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ లెనిన్‌వత్సల్ టోప్పో, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సీడబ్ల్యూ చైర్‌పర్సన్ నాగవాణి, జడ్పీ సీఈవో రమాదేవి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

మమబూబాబాద్ రూరల్, మార్చి 7 : నేషనల్ హెల్త్ మిషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, రుక్మొద్దీన్ కోరారు. గురువారం ఆయన కలెక్టరేట్ ఎదుట కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి జీతాలు అందక తమ కుటుంబాలు అనేక ఇబ్బందులు పడతున్నాయన్నారు. అనంతరం తమ వేతనాల సమస్యను పరిష్కరించాలని డీఎంహెచ్‌వోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వంశీ, ఏఎన్ఎం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

3 రోజులు మార్కెట్‌కు సెలవులు

కేసముద్రం, మార్చి 7 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శివరాత్రిని పురస్కరించుకొని శుక్ర, శని, ఆదివారం వారాంతపు సెలువులు ఉన్నట్లు తెలిపారు. 11న సోమవారం మార్కెట్ ప్రారంభమవుతుందన్నారు.

అంగడి వేలం రూ. 15 లక్షల 77 వేలు

నర్సింహులపేట, మార్చి 7 : మండల కేంద్రమైన నర్సింహులపేటలో శనివారం సంత (అంగడి) మేకలు, గొర్రెల రహదారి, గంపచీటీ ఏడాదికి ఎంపీవో సోంలాల్ ఆధ్వర్యంలో గుర